ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -175 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 4 అక్టోబర్ 2026

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే...

ఈవీఎంల పార్టిగా దుర్వినియోగం జరిగింది

లోక్‌సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి

మోదీ, అమిత్ షా అక్రమంగా పదవుల్లో ఉన్నారు

కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు





అభివృద్ధికి '3ఎస్' మంత్రం

ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

చంద్రబాబు అనుభవానికి ఎమ్మెల్యేల తోడు..

సిఎంకు యంగ్ హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు

విజయవాడలో 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026

క్వాంటం వ్యాలీగా అమరావతి

- ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- అంతటా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు
- అమరావతి క్వాంటం వ్యాలీపై ప్రపంచవ్యాప్త చర్చ
- ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- విజయవాడలో పాన్ ఐఐటీ సమ్మిట్-2026 నిర్వహణ
- సమ్మిట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- సమ్మిట్ లో కీలక ఘట్టాలను ఆవిష్కరించిన సిఎం
- డీప్‌టెక్ స్టార్టప్‌లకై రూ.500 కోట్ల వెంచర్ ఫండ్
- శాశ్వత పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయం






అమరావతి,అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్)ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడులకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో రూపొందించిన ఐదు "క్యూ-శివ" క్వాంటం

మిగతా2లో...

అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

- చివరి నిమిషంలో రద్దు.. పర్యటనకు కారణాలు అధికారికంగా వెల్లడి కాలేదు



ఈనెల 10నుండి బతుకమ్మ వేడుకలు

- 18వరకు అత్యంత వైభవంగా నిర్వహణ
- రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సంజయ్ జాజు వెల్లడి
- బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష



హైదరాబాద్,అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్)తెలంగాణా సంస్కృతీ ప్రత్యేకత గాంచిన బతుకమ్మ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. ఈనెల 10 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ ఈనెల 18 వ తేదీన సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలచే సద్దుల

మిగతా2లో...



ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

2లో

- ఆస్పత్రులలో సిబ్బంది కొరత లేకుండా చూడాలి
- సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలి
- అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి
- ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- సౌకర్యల కల్పనపై అధికారులకు సీఎం దిశానిర్దేశం

హైదరాబాద్, అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్) రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శనివారం సీఎంవో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు,

మిగతా2లో...



బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

- వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఫైర్

అమరావతి,అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్) వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆయన ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోవిందరావుతో కలిసి 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు అభివృద్ధి పనులను

మిగతా2లో...

సుప్రీం తీర్పు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు

బీసీ రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



అమరావతి,అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పందించారు. అమరావతిలో ఈరోజు ఆయన మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుప్రీంకోర్టు

మిగతా2లో...

మున్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

- అంతా బాగుందనుకుంటే ప్రమాదమే
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి
- ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు తప్పవు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



మువ్వన్నెల రెపరెపలు

- 21 స్వర్ణాలు సహా 85 పతకాలు
- 4వ స్థానంలో నిలిచిన భారత్
- చివరిరోజూ భారత్ పథకాల పంట
- హాకీలోనూ 'డబుల్ గోల్డ్' కైవశం
- పురుషుల స్వర్ణం కూడా కైవసం
- ఫైనల్‌లో మలేషియాపై విజయం
- ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు



నగోయా, అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్) 2026 ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో ముప్పన్నెల జెండాను రెపరెపలాడించారు. క్రీడల చివరి రోజున ఐదు స్వర్ణ పతకాలు సాధించిన భారత్ మొత్తం 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో 85 పతకాలు సాధించి పతకాల పట్టికలో

మిగతా2లో...

మున్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

న్యూఢిల్లీ,అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్): ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపు తున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. కోవిడ్ తర్వాత ప్రపంచం ఎన్నో ఆర్థిక, ఇతర సంక్షోభాలను ఎదుర్కొందని మల్హోత్రా తెలిపారు. అయి నా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడిం దన్నారు. భారత్‌లోనూ చాలాకాలంగా ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని చెప్పారు. అయితే ఇదే స్థిరత్వం మరో సమస్యకు దారి తీయొచ్చని ఆయన హెచ్చరించారు. చాలాకాలం ఎలాంటి పెద్ద సంక్షోభం రాకపోతే గతంలో ఎదురైన సమస్యలను ప్రజలు, సంస్థలు మర్చిపోతారని అన్నారు.

దీంతో ఎక్కువ రిస్క్ తీసుకోవడం, భారీగా అప్పులు చేయడం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో సమస్యలు ఒక్కసారిగా బయటపడే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. అయితే వాటిని పూర్తిగా పరిష్కరిం చడానికి మాత్రం చాలా సమయం పడుతుందని చెప్పా రు. అందుకే పరిస్థితులు బాగున్న సమయంలోనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గతంలో నడిపించిన విధానాల్లో ఇప్పుడు మార్పులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక విభేదాలు పెరుగుతున్నాయని చెప్పారు. వాణిజ్య ఆంక్షలు, సరఫరా అంతరాయాలు కూడా తరచూ ఎదురవుతు న్నాయని తెలిపారు.

ఈ మార్పులన్నీ ఒకదానితో ఒకటి కలిసి ప్రభావం చూపుతున్నాయని మల్హోత్రా అన్నారు. అందువల్ల కేంద్ర బ్యాంకులు కేవలం ద్రవ్యోల్బణం, ఆర్థిక స్థిరత్వంపైనే దృష్టి పెట్టకుండా ప్రపంచ పరిణామాలను కూడా గమనించాలని సూచించారు.

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే...

న్యూఢిల్లీ, అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్)కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో జరుగుతున్న అవకతవకల కారణంగానే ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు.

"ఈ రోజు దేశం మొత్తం అక్రమ ఎన్నికల ద్వారానే నడుస్తోంది. మోదీ అక్రమ ప్రధాని, అమిత్ షా అక్రమ మంత్రి అని, దేశంలో ఎన్నికైన ముఖ్యమంత్రులందరూ అక్రమంగా ఆ పదవుల్లో ఉన్నట్టేనని అన్నారు. వాటన్నింటినీ రద్దు చేసి, కేవలం బ్యాలెట్ పత్రాలతోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చించినట్లు ఖర్గే తెలిపారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించామని, అందులో భాగంగా అక్టోబర్ 6వ తేదీన ఢిల్లీలో విపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహిస్తారని వివరించారు. ఓటర్ల జాబితా నుంచి కొన్ని వర్గాల ప్రజల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై యువతలో చైతన్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధికి '3ఎస్' మంత్రం

అమరావతి,అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం అనే బలమైన సాఫ్ట్‌వేర్‌కు, యువతతో నిండిన చురుకైన హార్డ్‌వేర్ టీమ్ ఇప్పుడు అండగా నిలిచిందని, ఈ అరుదైన కలయికతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026'లో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి తమ వంతు సహకారం అందిస్తామని, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఏపీని మార్చడమే తమ ఉమ్మడి లక్ష్యమని అన్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌తో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఆయనకు ఇప్పుడు ఒక యంగ్ హార్డ్‌వేర్ టీమ్ అండగా ఉంది. మా శాసనసభ్యుల్లో 50 శాతం మంది మొదటిసారి గెలిచినవారే. 25 మంది మంత్రులలో 17 మంది తొలిసారి మంత్రులయ్యారు. అనుభవజ్ఞమైన సాఫ్ట్‌వేర్‌కు, ఈ యువ, డైనమిక్ హార్డ్‌వేర్ కలయికే నేటి ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెడుతోంది. ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండాలన్నదే మా స్పష్టమైన విజన్" అని లోకేశ్ వివరించారు. 5 లక్షల మందికి పైగా ఐఐటీ గ్రాడ్యుయేట్లను కలిపే పాన్ ఐఐటీ సదస్సు ఏపీలో జరగడం ఆనందంగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారత్‌కు ఒక దశాబ్దం చాలని, ఆ స్వర్ణ దశాబ్దం మనదే కావాలని ఆకాంక్షించిన లోకేశ్, దీనికి తమ ప్రభుత్వం '3ఎ' మంత్రాన్ని అనుసరిస్తోందని తెలిపారు. "మొదటిది స్పీడ్ (వేగం), రెండోది సర్వీస్ (సేవ), మూడోది స్టెబిలిటీ (స్థిరత్వం). ప్రజలు మాకు ఇచ్చింది ఐదేళ్ల సమయం. ఈ సమయంలోనే ఫలితాలు చూపించాలి. కేవలం ఎంఓయూలు కుదుర్చుకుని వాటిని మర్చిపోయే రకం మాది కాదు. ప్రాజెక్టులకు వాస్తవ రూపమిచ్చి ఉద్యోగాలు సృష్టించాలన్న తపన మాది. పరిశ్రమదారులను మేము 'జాతి నిర్మాణకర్తలు'గా భావిస్తున్నాం. వారితో కలిసి పనిచేస్తూ, ప్రపంచ స్థాయి పాలన అందించడమే మా సేవా దృక్పథం. ఇక మూడోది స్థిరత్వం. మా పాలసీలు కాలపరీక్షను, రాజకీయ మార్పులను తట్టుకుని నిలబడేలా ఉంటాయి" అని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణగా, గత కేసులన్నింటినీ AI ద్వారా విశ్లేషించి, న్యాయపరమైన చిక్కులు రాకుండా 16,000 ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను చేపట్టామని గుర్తుచేశారు. కేవలం కాగితాలపై హామీలు కాకుండా, వాస్తవంగా అమలవుతున్న ప్రాజెక్టుల గురించి లోకేశ్ సవివరంగా మాట్లాడారు. "ఏపీలో నమో అంటే నాయుడు జీ, మోదీజీ జోడీ. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏపీని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చాలన్న సీఎం సంకల్పంతో రిలయెన్స్ భాగస్వామ్యంతో మదనపల్లెలో 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు శంకుస్థాపన చేశాం. ఇది లక్ష కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తుంది" అని తెలిపారు. "ఇతర రాష్ట్రాల్లో దశాబ్దాలుగా నిలిచిపోయిన ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టుకు కేవలం 17 నెలల్లోనే పునాది వేశాం. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని 13 నెలల్లోనే అనుమతులు సాధించి పనులు ప్రారంభించాం. దేశంలో ఎవరూ ఊహించని ధరకు స్పేస్ టెక్ స్టార్టప్ స్కైరూట్‌కు 300 ఎకరాలు కేటాయించాం. మారిటైమ్ డ్రోన్లు తయారుచేసే సాగర్ డిఫెన్స్ సంస్థకు ఫిషింగ్ హార్బర్‌లో స్థలం ఇవ్వగా, 18 నెలల్లో ఆ సంస్థ విలువ రూ.3,000 కోట్ల నుంచి రూ.23,000 కోట్లకు పెరిగింది. ఇదే మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని లోకేశ్ పేర్కొన్నారు.

క్వాంటం వ్యాలీగా అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

కంప్యూటర్లను సీఎం ఆవిష్కరించారు. క్యూబిట్ ఫోర్స్ సంస్థ, చండీఘడ్ యూనివర్సిటీ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్యూ-శివ కంప్యూటర్లు మినీ టెస్టింగ్ క్వాంటం ల్యాబ్‌లుగా పనిచేస్తాయి. వీటితో పాటు 4 కెల్విన్ ప్రాసెసర్ 'సృష్టి'ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యూబిట్ సంస్థ సీఈఓ వెంకటసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఈ కంప్యూటర్ల తయారీకి అవసరమైన కొన్ని కీలక కాంపోనెంట్లు ప్రపంచంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే లభిస్తాయని, అలాంటివి మన మచిలీపట్నంలో దొరకడం విశేషమని తెలిపారు. తమ ప్రయత్నానికి సీఎం అందించిన సహకారం మరువలేని దని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యూబిట్ ప్రతినిధుల కృషిని అభినందించిన ముఖ్యమంత్రి, వారితో కలిసి సెల్ఫీ దిగి ఉత్సాహపరిచారు. ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం, పాన్ ఐఐటీ అలుమ్ని ప్రతినిధులు సంతకాలు చేసిన 'అమరావతి డిక్లరేషన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని ప్రకారం, అమరావతిలో ఏపీ ప్రభుత్వం-పాన్ ఐఐటీ అలుమ్ని ఇండియా ఆధ్వర్యంలో ఒక శాశ్వత కౌన్సిల్ ఏర్పాటు కానుంది. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్ల పాన్ ఐఐటీ అమరావతి వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కౌన్సిల్ ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, స్టార్టప్‌లను సమన్వయం చేస్తారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 10 ఇండస్ట్రీ చైర్స్ ఏర్పాటు చేయడం, 100 మంది గ్లోబల్ ఐఐటీ మెంటర్లతో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడం, 23 ఐఐటీల నుంచి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ వంటివి ఈ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు. క్వాంటమ్-ఏఐ, సెమీకండక్టర్లు, స్పేస్-డిఫెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, 2030 నాటికి కనీసం 50 స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడు తూ.. "గతంలో ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు. ఇప్పుడిక సిలికాన్ వ్యాలీ గురించి కాదు, అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం చర్చించుకుం టుంది" అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు కొందరు '420' అంటూ హేళన చేశారని, కానీ దాని ద్వారానే విద్యుత్, రహదారుల వంటి రంగాల్లో సంస్కరణలు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగడాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జాతి నిర్మాణంలో భాగమైన ఐఐటీయన్లు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఐబీఎం-టీసీఎస్, ఎల్ అండ్ టీ సంయుక్తంగా ఏర్పాటు చేయ నున్న క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అమరావతి నుంచే ప్రారంభమవు తాయని చంద్రబాబు ప్రకటించారు. భవిష్యత్తులో కేవలం వినియోగించు కోవడమే కాకుండా, క్వాంటం కంప్యూటర్లను తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి ఆంధ్రప్రదేశ్ చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను మొదలు పెట్టాలని, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికారాలను కొనుగోలు చేసి, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయిలో ప్రతీ వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా సమావేశంలో అధికారులతో చర్చించారు. సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని స్పష్టం చేశారు.

మువ్వన్నెల రెపరెపలు

(మొదటి పేజీ తరువాయి)

నాలుగో స్థానంలో నిలిచింది.క్రికెట్‌లో పాకిస్థాన్‌పై భారత్ 19 పరుగుల తేడాతో విజయం సాధించి వరుసగా రెండోసారి ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాన్ని అందుకుంది. హాకీలోనూ పురుషుల జట్టు మలేషియాపై 5-1తో గెలిచి పసిడి పతకం సాధించింది. దీంతో 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత పొందింది.ఆర్చరీలో కుమ్‌కుమ్ మొహోద్ మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించగా, రెజ్లింగ్‌లో ఆమన్ షెరావత్ 57 కేజీల విభాగంలో పసిడి పతకం గెలుచుకున్నాడు. గోల్ఫ్‌లో ప్రణవి శరత్ మహిళల వ్యక్తిగత విభాగంలో భారత్‌కు చారిత్రక స్వర్ణాన్ని అందించింది.మహిళల గోల్ఫ్ జట్టు విభాగంలో భారత్ రజత పతకం సాధించింది. మొత్తం 495 మంది భారత క్రీడాకారులు 36 క్రీడాంశాల్లో పోటీపడ్డారు. 14 రోజుల పాటు సాగిన ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సాధించిన పతకాలు దేశ క్రీడా ప్రతిభను చాటాయి.

సుప్రీం తీర్పు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

తీర్పు వెలువడిన తర్వాతే 123 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి నారాయణ వివరించారు. ఇందుకోసం సుమారు రూ.2,000 కోట్లు కేటాయించామని, ఇందులో ఒక్క రాజమండ్రి అభివృద్ధి పనులకే రూ.1,000 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాలుగా ఉన్నప్పటికీ, పుష్కరాల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.5,350 కోట్ల నిధులు వినియోగించుకోకపోవడంతో నిలిచిపోయిన ప్రాజెక్టులను కేంద్రం సహకారంతో పునరుద్ధరిస్తామని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచంలోని ఐదు ఉత్తమ రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వం అమరావతి అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 2028 చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 2027లో 12 రోజుల పాటు జరగనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో రోడ్లు, ఘాట్లు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల పనులను వివిధ శాఖలు సమన్వయంతో చేపడుతున్నాయి.

బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... బీసీలకు రాజ్యాధికారం దక్కకూడదనే ఉద్దేశంతోనే గతంలో వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటాపై గతంలో కోర్టు తీర్పు ఇస్తే, దానిపై అప్పటి జగన్ ప్రభుత్వం ఎందుకు పోరాడలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలకు వైసీపీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోందని తెలిపారు. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందే తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. బీసీలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమని స్పష్టం చేశారు. టీడీపీకి బీసీలే వెన్నెముక అని, తమది బీసీల పార్టీ అని అన్నారు. జగన్ అండ్ కో ఆటలు ఇకపై చెల్లవని హెచ్చరించారు.

అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్) కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన చివరి నిమిషంలో రద్దయింది. ఒక రోజు పర్యటనలో భాగంగా ఆదివారం రాష్ట్రానికి రావాల్సి ఉండగా కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. అయితే పర్యటన రద్దుకు గల కారణాలను అధికారికంగా వెల్లడించలేదు.షెడ్యూల్ ప్రకారం శనివారం రాత్రి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, లోక్‌భవన్‌లో బస చేయాల్సి ఉంది. ఆదివారం మెదక్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంది.అమిత్ షా పర్యటన కోసం మెదక్, కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే అనూహ్యంగా పర్యటన రద్దు కావడంతో కారణాలపై స్పష్టత లేకుండా పోయింది.ఢిల్లీలో అత్యవసర పరిణామాలు లేదా ఇతర అనివార్య కారణాల వల్లే పర్యటన రద్దయి ఉండొచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ పర్యటనను అమిత్ షా ఎప్పుడు చేపడతారనే విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

ఈనెల 10నుండి బతుకమ్మ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సిఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 నుండి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈసారి ప్రత్యేక లోగోను రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ లో జరుగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను కూడా ఈ లోగోలో తెలియచేసే విధంగా రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్, సీపీ హైదరాబాద్ వీసీ సజ్జనార్, పంచాయితీ రాజ్ కమిషనర్ దివ్య, జీహెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఆర్టీసీ ఎం.డి. నాగిరెడ్డి, సీపీ మల్కాజిగిరి బి.సుమతి, జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), హైదరాబాద్ జోయెల్ డేవిస్, స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ముకుంద రెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ షేక్ యాస్మీన్ బాషా, జలమండలి అశోక్ రెడ్డి, టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్, శిల్పారామం, సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఎ. నర్సింహారెడ్డి, ప్రత్యేక అధికారి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888


బాబు జగ్జీవన్‌రామ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

రోడ్లు, డ్రైనేజీలు, పైప్‌లైన్ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్‌కు వినతి



ఎమ్మిగనూరు, అక్టోబర్ 3 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): బాబు జగ్జీవన్‌రామ్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి శనివారం లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ 8వ వార్డు యూనిటీ అధ్యక్షుడు కదిరికోట షాలేమురాజు ఆధ్వర్యంలో వార్డు ప్రజలు కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించారు.కాలనీలో రహదారుల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైప్‌లైన్‌తో పాటు ప్రజలకు అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించాలని వినతిపత్రంలో కోరారు. సమస్యల కారణంగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహాన్ని సందర్శించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి.



రైల్వే కోడూరు ఆక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్.

రైల్వే కోడూరు పట్టణం లోని మైనారిటీ యువ నాయకుడు షంషేర్ దిన్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశనికి శనివారం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, రైల్వే కోడూరు మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆహ్వానించారు, ఆయన ఆహ్వానాన్ని మన్నించి షంషేర్ దిన్ నూతన గృహా ప్రవేశానికి రాగా షంషేద్దిన్ ఆయనకు స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు, అనంతరం గృహాన్ని సందర్శించి వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు, ఆయనతోపాటు మాజీ ఉప సర్పంచులు తోట సాయి, కౌరెడ్డి సిద్దయ్య,సందర్శించారు. ఈ సందర్భంగా షంషీర్ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోపి, చంద్రశేఖర్, చెంగల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఆనంద్ యాదవ్, లత, కృష్ణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,బత్తల సుబ్రమణ్యం, రెడ్డయ్య రెడ్డి, రమణ రెడ్డి,బత్తల మణి, నాగరాజు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుంతకల్లు డీఎస్పీగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

ఎస్పీ జగదీష్‌కు మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ



గుంతకల్లు, అక్టోబర్ 3: (రిపబ్లిక్ న్యూస్)

గుంతకల్లు నూతన డీఎస్పీగా వి. శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పూల మొక్కను అందజేశారు.ఇటీవల బదిలీపై వచ్చిన శ్రీనివాసరావు గుంతకల్లు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్పీని కలిశారు. డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా మరింత పెంచాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి రూ.1.50 లక్షల సాయం



గుంతకల్ అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

గుంతకల్ పట్టణానికి చెందిన జోహా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కర్నూలులో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చుల కోసం ముస్లిం ప్రజా హక్కుల పోరాట సమితి వాట్సాప్ గ్రూప్ ద్వారా రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం సేకరించారు.

సేకరించిన మొత్తాన్ని శనివారం జోహా తల్లిదండ్రులకు వారి ఇంటి వద్ద దాతల సమక్షంలో అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన దాతలను పలువురు అభినందించారు.కార్యక్రమంలో లాయర్ ఆరిఫ్, గుజరీ మహమ్మద్ ఖాజా, వలి బాషా, మౌలా రహంతుల్లా, గఫార్ ఖాన్, ఏరూరు భాష, ఆటో ఖాజా, జాఫర్, రసూల్, మస్తాన్, బాబు, పోలా అల్లాబాకాష్, అశోక్, మొహిద్దిన్, వలి, శిల్పి భాష, నూర్ భాష, షాహుల్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను సేకరించండి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచండి.

ఎండిఓ, ఏం వి ఎన్ రాజేంద్ర,

రైల్వే కోడూరు అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్.

మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయం సభా భవనంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి ఎం.వి.ఎన్ రాజేంద్ర అధ్యక్షతన జరిగినది సందర్భంగా ఎండిఓ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ, మీ మీ పంచాయితీ పరిధిలోని గ్రామాలలో పారిశుధ్య పనుల్లో భాగంగా చేయవలసినటువంటి విధివిధానాలను ఆయన వారికి తెలియజేశారు, ప్రతిరోజూ గ్రామాలలో బిన్ బ్యాగ్ ద్వారా చెత్త సేకరణ గురించి ప్రజలకు వివరించాలని,స్వచ్ఛ రథం, చెత్త బండి వచ్చినప్పుడు చెత్త



ఇచ్చి దానికి సరిపడా వస్తువులు ప్రజలు తీసుకొనేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనిఅలాగేఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లలో గ్రామాలలో ప్రజల నుండి సేకరించిన తడి, పొడి చెత్తలను వేరుచేసి ఎరువులుగా తయారు చేయాలని, అలాగేరైతుల నుండి పేడను సేకరించి వర్మీ కంపోస్టును తయారుచేసి తిరిగి ఆ కంపోస్టును వ్యవసాయ పొలాలకు ఉపయోగిస్తే పంటసారవంతంగా తయారై పంట దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలియజేయాలన్నారు, రైతులకు విక్రయించిన కంపోస్టు ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం పెంచాలని రాజేంద్ర అన్నారు,

15 రోజులకోసారి నెలకు రెండు సార్లు తప్పకుండా ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ లను విదిగా శుభ్రపరచాలని, ప్రతి బుధవారం స్వచ్ఛ రథం కార్యక్రమం లో భాగంగా ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగ స్వామ్యంతో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని .. పంచాయతీ కార్యదర్శులకు తెలియచేశారు.

ఈ సమావేశంలో ఎంపీడీఓ, ఏం వి ఎన్ రాజేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రామాంజనేయ ప్రసాద్, స్వర్ణ గ్రామం,డిప్యూటీ ఎంపీడీవో కృష్ణ,ఏఓ, ప్రకాష్,పంచాయతీ కార్యదర్శులు శివ ప్రసాద్, బాలసుబ్రమణ్యం, తదితర కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త పై పన్ను వేసిన వైసిపి ప్రభుత్వానికి చెంప మీద చెల్లుమనిపించిన ఎన్డీఏ ప్రభుత్వం.

రైల్వే కోడూరు అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్.

రైల్వే కోడూరు మండలం రాఘవరాజాపురం జాతీయ రహదారిని అనుకొని ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ,గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పులెల రమేష్ బాబు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న మహత్తర కార్యక్రమాలలొ స్వచ్ఛభారత్ అవార్డ్స్ ఒకటని,అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో స్వచ్ఛభారత్ అవార్డ్స్ 26 శాఖల వారికి ప్రధానం చేయడం జరిగింది,ఈ 26 శాఖలో కార్మికులకు వారి కష్టానికి గుర్తింపుగా వారిని గౌరవించి అవార్డుల కార్యక్రమాలు నిర్వహించడం ఉత్తమ విధానం అన్నారు,ఇది మంచి పరిణామం , ఇండ్లు, వీధులు, గ్రామాలు, తద్వారా రాష్ట్రమంతా శుభ్రపరచడం అనగా, స్వచ్ఛభారత్ స్వర్ణ భారత్ గా మార్చడానికి ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని,ఇందులో గ్రీన్ బాస్కెట్స్ లో తడి చెత్త ,బ్లూ బాస్కెట్ లో పొడి చెత్త ,వేయడం ప్రారంభించారు ప్రతి సంవత్సరానికి 100



గంటలు అనగా, వారానికి రెండు గంటలు చొప్పున ఈ పరిశుభ్రత కోసం సమయం కేటాయించాలని ప్రభుత్వం ఆశిస్తుంది, ఇది విద్యార్థులు, మహిళలు, పు రుషులు, ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలిఈ పరివర్తన ప్రతి ఒక్కరిలో రావాలని ప్రభుత్వం ఆశిస్తుంది.వైసీపీ ప్రభుత్వంలో సాలిడ్ మేనేజ్మెంట్ అనే పేరుతో ఇంటికి 30 రూపాయలు, కొన్నిచోట్ల 100 రూపాయలు చొప్పున పన్ను మాజీ ముఖ్యమంత్రి జగన్ వసూలు చేయించారని,జగన్ ప్రభుత్వానికి చెంపదెబ్బల ఎన్ డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024లో ఆ పన్ను రద్దుచేసి ప్రజలపై భారాన్ని తగ్గించి ముందుకు పోతుందన్నారు ,అయితే ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో స్వచ్ఛ రథం ద్వారా చెత్తను సేకరిస్తూ, దానికి బదులుగా ప్రజలకు ఉప్పు, పప్పు, చింతపండు, సబ్బులు ,వగైరా వారికి ఇవ్వడం జరుగుతూన్ దన్నారు ఈ కార్యక్రమం రాష్ట్రమంతట విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారు ఇలా చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యం ,ఆదాయం, తద్వారా స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణాంధ్ర గా మారే అవకాశం పుష్కలంగా ఉందన్నారు,ఇది ప్రభుత్వం అంటే! ఇదే పురోభివృద్ధి అంటే!అని పులెల అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మ శివ , మండల అధ్యక్షుడు శేఖర్ రాజు, మైనారిటీ నాయకుడు షేక్ , రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతా ,గిరిధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు బాలురు అదృశ్యం -ఆచూకీ కోసం పోలీసుల గాలింపు...

రేణిగుంట అక్టోబర్ :3(రిపబ్లిక్ న్యూస్)

రేణిగుంట పట్టణానికి చెందిన ఇద్దరు బాలురు అదృశ్యమైనట్లు రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందింది.

రేణిగుంట పట్టణం బుగ్గ వీధికి చెందిన . నాగేంద్ర, వయస్సు 45 సంవత్సరాలు, తన కుమారుడు . పాండురంగ, వయస్సు 12 సంవత్సరాలు, 02-10-2026 తేదీన సాయంత్రం సుమారు 4:00 గంటలకు తన స్నేహితుడు్రా. గణేష్ రెడ్డి, వయస్సు 15 సంవత్సరాలతో కలిసి గుంటకట్ట సమీపంలోని గ్రౌండ్‌కు ఆడుకోవడానికి వెళ్లినట్లు తెలిపారు. పాండురంగ సాయంత్రం సుమారు 6:00 గంటలకు ఇంటికి వచ్చి, గణేష్ రెడ్డికి చెందిన నోటుబుక్ అతని ఇంటి వద్ద ఇచ్చి వస్తానని చెప్పి తిరిగి బయటకు వెళ్లిన తరువాత ఇంటికి



రాలేదు.ఇద్దరి కోసం కుటుంబ సభ్యులు రేణిగుంట బస్టాండ్, రైల్వే స్టేషన్ మరియు పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు.

.పాండురంగ, వయస్సు 12 సంవత్సరాలు, తండ్రి: . నాగేంద్ర.ఎత్తు సుమారు 4 అడుగులు, చామనఛాయ. అదృశ్యమైన సమయంలో గవర్నమెంట్ స్కూల్ యూనిఫామ్ ధరించి ఉన్నాడు.

గణేష్ రెడ్డి, వయస్సు 15 సంవత్సరాలు, తండ్రి: రాజశేఖర్ రెడ్డి.ఎత్తు సుమారు 4.5 అడుగులు, చామనఛాయ. అదృశ్యమైన సమయంలో ఎరుపు రంగు టీ-షర్ట్ ధరించి ఉన్నాడు. వీరు రాత్రి 8-45 జూఎ గంటల సమయం లో రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద కనిపించినట్లు ప్రాథమిక సమాచారం ఈ ఇద్దరు బాలుర ఆచూకీ తెలిసిన వారు లేదా వారిని ఎక్కడైనా గుర్తించిన వారు వెంటనే రేణిగుంట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించవలసిందిగా కోరడమైనది.

సమాచారం కోసం:CI:9491074540,SI: 9440796765,Police station: 08772289023

పామిడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 'వికసిత్ భారత్' చిత్రలేఖన పోటీలు

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా సంకల్ప అభియాన్

తైక్వాండో గోల్డ్ మెడలిస్ట్ మనోజ్ కు ఘన సన్మానం

పామిడి అక్టోబర్ 03(రిపబ్లిక్ న్యూస్)

భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, పామిడి బిజెపి మండల అధ్యక్షులు చౌహన్ అంజినాయక్ ఆధ్వర్యంలో స్థానిక టి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారం 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా దేశవ్యాప్త పిలుపు మేరకు "25 కోట్ల చిన్నారుల కలల చిత్రలేఖన - వికసిత్ భారత్" పోటీలను నిర్వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ చిత్రలేఖన పోటీల్లో సుమారు



80 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి పామిడి మండల తాహసిల్దార్ షర్మిల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. చిన్నారుల ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా మెమెంటోలు (జ్ఞాపికలు) అందజేశారు.ఇదే వేదికపై, జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్ (స్వర్ణ పతకం) సాధించి పామిడి పేరు నిలబెట్టిన విద్యార్థి రాచేపల్లి మనోజ్ ను బిజెపి నాయకులు మరియు అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోజ్ ను ఇంతటి విజేతగా తీర్చిదిద్దిన తైక్వాండో మాస్టర్ తలారి తులసి రామ్ ను అధికారులు, బిజెపి నాయకులు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం.కె. కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు సుందరయ్య, మల్లికార్జున చారి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ పూజాలక్ష్మి దేవి, ఓబీసీ ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, నరేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవనకొండ మండల ను కరువు మండలంగా ప్రకటించాలని 5 తేదీన దేవనకొండ టర్నింగ్ లో రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

దేవనకొండ అక్టోబర్ 3(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-

ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం మూలంగా దేవనకొండ మండలం ను కరువు మండలంలో ప్రకటించక పోవడాన్నీ నిరసిస్తూ ఈనెల 5 తేదీన వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేవనకొండ టర్నింగ్ దగ్గర జరుగు రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్,సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావులు మండల ప్రజానీకాన్ని, రైతులను, వ్యవసాయ కూలీలను ,యువకులకు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు శనివారం నాడు రాస్తారోకోకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తీవ్రమైన కరువు నెలకొందని అన్ని గ్రామాలలో పంటలు కనీసం భూమికి జానడు కూడా పెరగలేదు అని పంట మొక్కల పరిస్థితి ఎండిపోయి వాలిపోయి ఉంటే పంట దిగుబడి ఏ విధంగా వస్తుందని పేర్కొన్నారు కనీసం పంట మొక్కలు కూడా ఎదగలేని పరిస్థితి లలో వర్షాభావ పరిస్థితులు



నెలకొన్నాయని అయినా ప్రభుత్వం రైతుల పట్ల దయాదాక్షిన్యాలు లేకుండా కర్కాశంగా,సాంకేతికను అడ్డం పెట్టుకొని మండలంలో కరువు లేదనడం రైతును మరింత కొంగ తీసే చర్య అని పేర్కొన్నారు రైతులను తీవ్రంగా కష్టపెట్టే చర్య అని వారు పేర్కొన్నారు తీవ్రమైన కరువు బారిన పడిన రైతుకు ఆదుకోవడంలో ప్రభుత్వం లెక్కలు వేసుకోవడం శోచనీయమని ఇప్పటికైనా జిల్లాస్థాయిగానే రాష్ట్రస్థాయి అధికారులు మండలంలో పర్యటించి క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులు తెలుసుకొని దేవనకొండ మండలం ను కరువు మండలం గా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే గ్రామ గ్రామాన రైతులను సమీకరించి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు కరువు ప్రకటన,కరువు పరిహారం కరువు సహాయక చర్యలు పై వామపక్ష పార్టీలు చేసే కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా సహకరించాలని రేపు 5 తేదీన సోమవారం టర్నింగ్ వద్ద జరుగు రాస్తారోకో కార్యక్రమానికి మండలంలోని ప్రజానికం రైతులు వ్యవసాయ కూలీలు యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు అశోక్ ,యూసుఫ్ భాష, భాస్కర్ మరియు గ్రామస్తులు గిడ్డయ్య సుదర్శన్ జోల్లు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కూటమి ప్రభుత్వం

నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలి: ఏఐవైఎఫ్

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)

నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జీ. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం. యుగంధర్ డిమాండ్ చేశారు.కర్నూలులోని సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభను జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐవైఎఫ్ అరుణ పతాకాన్ని మాజీ జిల్లా కార్యదర్శి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జీ. సంతోష్ కుమార్, ఎం. యుగంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటినీ గుర్తించి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత వయోపరిమితి సమస్యను పరిష్కరించి, నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు పరిశ్రమలు, ప్రైవేట్ రంగంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్, మెగా డీఎస్సీ, పోలీసు ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.



యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తోందని వారు విమర్శించారు. విద్య, ఉపాధి రంగాలకు తగినన్ని నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.ఎన్నికల హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమీకరించి ఆందోళనలు చేపడతామని ఏఐవైఎఫ్ నాయకులు హెచ్చరించారు. యువత హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభల్లో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సి. మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా ఆఫీస్ బేరర్లు రమేష్, అనమేస్, బిసన్న, రాజీవ్, రాజు, జిల్లా నాయకులు నాగరాజు, జాఫర్ పటేల్, చంటి, శ్రీకాంత్, అఖిల్, కలాకర్, సురేష్, పెద్దయ్య, సిద్ధు, అంజిత్ గౌడ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



కప్పట్రాళ్లలో టిడిపి వర్సెస్ టిడిపి.. ఉత్కంఠగా పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలు!



దేవనకొండ, అక్టోబర్ 3 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో శనివారం జరిగిన ఎంపీపీ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు స్థానిక ఎన్నికలను తలపించాయి. టిడిపి వర్గాల మధ్య రసవత్తరంగా జరిగిన ఈ ఎన్నికల్లో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ బలపరిచిన హరిబాబు, టిడిపి నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున్ మద్దతు ఇచ్చిన అలీ భాష మధ్య పోటీ నెలకొంది.బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 178 ఓట్లు పోలవగా, హరిబాబుకు 81 ఓట్లు, అలీ భాషకు 97 ఓట్లు లభించాయి. దీంతో 16 ఓట్ల ఆధిక్యంతో అలీ భాష పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలూరు సీఐ, హోలహర్వి ఎస్ఐతో పాటు సుమారు 20 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

జూనియర్లకు అసౌకర్యం కలిగించినా ర్యాగింగ్‌గానే పరిగణిస్తాం: ఎస్పీ విక్రాంత్ పాటిల్







కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)

ర్యాగింగ్‌పై సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు జారీ చేశాయని, సీనియర్ విద్యార్థుల వల్ల జూనియర్లు ఏ విధమైన అసౌకర్యానికి గురైనా అది ర్యాగింగ్‌గానే పరిగణించబడుతుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్పష్టం చేశారు. సీనియర్ విద్యార్థులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఫస్ట్ ఇయర్, సీనియర్ వైద్య విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ.. ‘ఇంటరాక్షన్’ పేరుతో జూనియర్ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు కఠినంగా ఉన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలన్నారు.వైద్య వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉందని, ప్రజలు వైద్యులను ఆదర్శంగా చూస్తారని ఎస్పీ పేర్కొన్నారు. నైతిక విలువలు, నిబంధనలు పాటించాల్సిన వైద్య వృత్తిలో ఉంటూ ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీనియర్ విద్యార్థులకు సూచించారు. జూనియర్లతో స్నేహభావం, సోదరభావంతో మెలిగి వారికి సహకారం అందించాలన్నారు.కర్నూలు మెడికల్ కాలేజీకి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ జరిగే ప్రతి చిన్న అంశం కూడా విస్తృత ప్రచారంలోకి వచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ర్యాగింగ్‌కు సంబంధించి చిన్న సంఘటన జరిగినా వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, హాస్టల్ వార్డెన్ లేదా కళాశాల ప్రిన్సిపల్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవచ్చన్నారు. అదే సమయంలో నిర్ధారణ లేని విషయాల ఆధారంగా లేదా ఎవరో చెప్పారనే కారణంతో అనవసరంగా ఉన్నతస్థాయిలో ఫిర్యాదులు చేయడం కూడా సరికాదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేపథ్యంలో ఫిర్యాదు చేసిన వ్యక్తి, ఘటన వాస్తవంగా జరిగిందా లేదా అనే విషయాలు కూడా పరిశీలనలో వెలుగులోకి వస్తాయని తెలిపారు.గతంలో ర్యాగింగ్ పేరుతో వచ్చిన ఫిర్యాదుల కారణంగా విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోయిన సందర్భాలను గుర్తుంచుకోవాలని ఎస్పీ సూచించారు.

బడ్డీ సిస్టమ్‌తో సమస్యలకు చెక్

ఫస్ట్ ఇయర్ విద్యార్థుల్లో ‘బడ్డీ సిస్టమ్’ ఏర్పాటు చేయాలని ఎస్పీ కళాశాల యాజమాన్యానికి సూచించారు. ఇద్దరు విద్యార్థులను జంటగా ఉంచడం ద్వారా ఒకరిపై మరొకరికి నిరంతర అవగాహన, పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఏదైనా సమస్య ఎదురైతే ముందుగా స్నేహితుడితో పంచుకునే అవకాశం ఉండటంతో సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించవచ్చన్నారు.

అడిషనల్ సెషన్స్ కోర్టు పీపీ యు.వి. లక్ష్మి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు, వివిధ సెక్షన్లు, శిక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంతో కష్టపడి సాధించిన వైద్య విద్య సీటును సద్వినియోగం చేసుకుని విద్యను విజయవంతంగా పూర్తి చేసి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అడిషనల్ డీఎంఈ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీకి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఫస్ట్ ఇయర్ విద్యార్థుల కోసం హాస్టల్‌లో ప్రత్యేక బ్లాక్ ఏర్పాటు చేశామని, రాత్రి వేళల్లోనూ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి సిబ్బందికి విధులు కేటాయించి విద్యార్థుల భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ రీడ్రెస్సల్ కమిటీ సభ్యులు ఎం. నారాయణరెడ్డి, అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్ శ్రీరాములు, ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, కర్నూలు త్రీ టౌన్ సీఐ శేషయ్య, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

దేవనకొండ మండలంలో 6 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు పూర్తి

3 పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా ఎంఈఓ1 ఎం. ఉస్మాన్ భాషా

దేవనకొండ, అక్టోబర్ 3 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-



దేవనకొండ మండలంలోని మొత్తం 9 పాఠశాలల్లో శనివారం పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు నిర్వహించారు. వీటిలో 6 పాఠశాలల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తికాగా, 3 పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి అని దేవనకొండ ఎంఈఓ1 ఎం. ఉస్మాన్ భాషా తెలిపారు.ఎన్నికలు పూర్తయిన పాఠశాలల్లో మాచాపురం, ఎంపీపీఎస్ కప్పట్రాళ్ల, ఎంపీపీఎస్ నెల్లిబండ, ఎంపీపీఎస్ కుంకనూరు, ఎంపీపీఎస్ కరిడికొండ, ఎంపీపీఎస్ మదాపురం పూర్తి కావడం జరిగిందని తెలియజేశారు. వాయిదా పడిన పాఠశాలల్లో జెడ్పీహెచ్ఎస్ తెర్నేకల్, ఎంపీపీఎస్ నల్లచెలిమల, జెడ్పీహెచ్ఎస్ కప్పట్రాళ్ల ఉన్నాయి అని తెలిపారు .

కరువు కోరల్లో దేవనకొండఆస్పరి..

కరువు మండలాలుగా ప్రకటించాలి: కప్పట్రాళ్ల బొజ్జమ్మ

కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి గారిని కలిసి వినతిపత్రం అందజేత

దేవనకొండ అక్టోబర్ 3 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-



కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి గారిని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ కలిసి దేవనకొండ, ఆస్పరి మండలాల్లో నెలకొన్న కరువు పరిస్థితులపై వినతిపత్రం అందజేశారు.కర్నూలు జిల్లా వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ పరిధిలోని దేవనకొండ, ఆస్పరి మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ కరువు మండలాల జాబితాలో ఈ రెండు మండలాలను చేర్చకపోవడం బాధాకరమని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు దెబ్బతింటున్నాయని, చెరువులు నీరు లేక ఎండిపోతున్నాయని వివరించారు. పలు గ్రామాల్లో ప్రజలకు, పశువులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.అదేవిధంగా హంద్రీ–నీవా కాలువ ద్వారా దేవనకొండ మండలంలోని చెరువులకు నీటిని విడుదల చేసి, గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. నీటి లభ్యత లేక రైతులు, ప్రజలు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని వివరించారు.దేవనకొండ, ఆస్పరి మండలాల కరువు పరిస్థితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి, ఈ రెండు మండలాలను కరువు జాబితాలో చేర్చేలా, చెరువులకు నీరు అందేలా కృషి చేస్తామని కప్పట్రాళ్ల బొజ్జమ్మ తెలిపారు.అదేవిధంగా ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులు, ప్రజలు, పశుపోషకులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు ఎన్డీఏ కూటమి సమష్టి కార్యాచరణ

మూడు పార్టీల మధ్య సమన్వయంతో క్షేత్రస్థాయిలో ముందుకు సాగాలని నిర్ణయం





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జోన్–5 కోఆర్డినేటర్ పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సమావేశంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల వ్యూహం, క్షేత్రస్థాయి కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నిర్ణయించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున సమష్టి కార్యాచరణ రూపొందించుకుని క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. కూటమి పార్టీల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, ఎన్నికలకు పటిష్టంగా సన్నద్ధం కావాలని నాయకులు సూచించారు.

సమావేశంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి కె.మీనాక్షి నాయుడు, మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అలాగే కర్నూలు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఉమర్ ముక్తార్, పత్తికొండ పరిశీలకులు దలవాయి పోలన్న, కోడుమూరు పరిశీలకులు వెంకట నారాయణ, ఎమ్మిగనూరు పరిశీలకులు మునిశేఖర్‌రెడ్డి, మంత్రాలయం పరిశీలకులు కె.సి.హరి, ఆదోని పరిశీలకులు ఎం.కేశవరెడ్డి, ఆలూరు పరిశీలకులు తలారి ఆదినారాయణ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, రాష్ట్ర బిల్డింగ్ కమిటీ సభ్యుడు విట్టా రమేశ్, జనసేన జిల్లా అధ్యక్షుడు సురేశ్‌తో పాటు కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి హర్షద్, పత్తికొండ ఇన్‌చార్జి శేఖర్, కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు రాంబాబు, మంత్రాలయం ఇన్‌చార్జి లక్ష్మన్న, ఎమ్మిగనూరు ఇన్‌చార్జి రేఖా జవాజి గౌడ్, ఆదోని ఇన్‌చార్జి మల్లప్ప, ఆలూరు ఇన్‌చార్జి వెంకప్ప తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

వినూత్న రీతిలో వీఆర్ఏల నిరసన

18వ రోజు కొనసాగిన వీఆర్ఏల నిరవధిక సమ్మె



బండి ఆత్మకూరు, అక్టోబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):- డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు వివిధ రూపాల్లో నిరసన తెలుపుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా నిరవధిక సమ్మెను 18వ రోజు కొనసాగించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో వీఆర్ఏలు మోకాళ్ళ మీద నిలబడి, పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలియజేశారు. ఎలాగైనా తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వీఆర్ఏలు డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేసి అర్హులైన వారందరికీ వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని వీఆర్ఏల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న, జిల్లా అధ్యక్షుడు నారాయణ, బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు బి శేషులు అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ప్రధాన డిమాండ్లపై వెంటనే నిర్ణయం తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు విన్నవించారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

రైతుల భూ హక్కులకు ప్రభుత్వ భరోసా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి







కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)

రైతుల భూ హక్కులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలిపారు. “మీ భూమిమీ హక్కు” కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండలం గోరంట్ల గ్రామం, కర్నూలు మండలం రేమాట గ్రామాల్లో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫొటో ముద్రించడంపై విమర్శలు వచ్చాయని, భూముల విషయంలో రైతుల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తూ వారి భూ హక్కులకు ప్రభుత్వపరమైన భరోసా కల్పిస్తోందన్నారు. భూ రికార్డుల్లో పారదర్శకత, తప్పులు లేకుండా వివరాల నమోదు, రైతుల ఆస్తి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.“రైతు భూమి కేవలం ఆస్తి కాదు.. అతని కుటుంబానికి జీవనాధారం. ఆ భూమిపై రైతుకు పూర్తి హక్కు, భద్రత ఉండేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది” అని ఎమ్మెల్యే అన్నారు.నూతన పట్టాదారు పాస్ పుస్తకాల్లోని క్యూ ఆర్ కోడ్ ద్వారా భూమి, పట్టాదారు వివరాలను పరిశీలించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో పారదర్శకత మరింత పెరుగుతుందని, రైతులకు తమ భూమిపై హక్కులకు మరింత భరోసా కలుగుతుందని పేర్కొన్నారు.

రైతుల భూ హక్కులను కాపాడటం, భూ వివాదాలకు పరిష్కారం చూపడం, రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమాల్లో కోడుమూరు ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, వీఆర్ఓ, కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు బాలకృష్ణ, కూన్నూర్ మధు, శీను, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



బండి ఆత్మకూరు, అక్టోబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజ్యముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు మండలంలోని పార్నపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. శనివారం తహసిల్దార్ పద్మావతమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సుమారు 1061 పాసు పుస్తకాలు మంజూరయ్యాయని తెలిపారు.రీ సర్వేలో తలెత్తిన తప్పులను సరిదిద్ది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. అయితే రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సుమారు 348 ఇనాం సర్వీస్ భూములను పట్టా భూములుగా మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, మండల సర్వేయర్, వీఆర్వో అబ్దుల్ కలాం, టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు మురళి ధర్ రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు సమస్యలకు హ్యామ్‌తో మహర్దశ

16 వార్డుల అభివృద్ధికి రూ.116 కోట్లు.. రహదారులు, పార్కులు, సెంట్రల్ మీడియన్లకు ప్రాధాన్యం

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని కల్లూరు అర్బన్ 16 వార్డుల్లో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న మౌలిక వసతుల సమస్యలకు హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ (హ్యామ్) ద్వారా శాశ్వత పరిష్కారం లభించనుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. కల్లూరులోని ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీ నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్ అధికారులు, వార్డు నాయకులతో ఎమ్మెల్యే, కమిషనర్ సమావేశమై హ్యామ్ మోడల్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు.

హ్యామ్ మోడల్ కింద చేపట్టనున్న పనులను ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించి, నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కల్లూరు ప్రాంతంలో వీధి దీపాల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని దీర్ఘకాలిక మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హ్యామ్ మోడల్ ద్వారా పట్టణాభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో



రూ.11,359 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు.

ఇందులో భాగంగా కల్లూరు అర్బన్‌లోని 16 వార్డుల అభివృద్ధికి రూ.116 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.96.50 కోట్లతో 62.80 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి, రూ.13.70 కోట్లతో 14 పార్కుల అభివృద్ధి, రూ.5.80 కోట్లతో 8.50 కిలోమీటర్ల మేర సెంట్రల్ మీడియన్ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. నగర విస్తరిత ప్రాంతాల ప్రజలకు హ్యామ్ మోడల్ ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనులు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. కర్నూలు నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న పాత 52 వార్డుల్లో మొత్తం రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇందులో రూ.115.80 కోట్లతో 76.99 కిలోమీటర్ల మేర



రహదారుల అభివృద్ధి, రూ.26.90 కోట్లతో 38 పార్కుల అభివృద్ధి, రూ.7.30 కోట్లతో 9.75 కిలోమీటర్ల మేర సెంట్రల్ మీడియన్ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ మోడల్‌లో రహదారులు, పార్కులు, సెంట్రల్ మీడియన్లు, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.పార్వతమ్మ, డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీఈఈలు పవన్‌కుమార్‌రెడ్డి, నరేష్, క్రిష్ణలత, హేమలత, శ్రీనివాసన్, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఖాసింవలి, షేక్షవలి, వరుణ్, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

కురువ సంఘం మండల అధ్యక్షులుగా బాలస్వామి, బాల నాగన్న ఏకగ్రీవ ఎన్నిక

కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీలకు శ్రీకారం

కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)



కర్నూలు జిల్లా (పాత కురువ సంఘం) కురువ, కురుబ, మదారికురువ/మదాసికురువ Reg. N0.168/1989 జిల్లా సంఘం ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల అధ్యక్షులుగా గడివేముల గ్రామానికి చెందిన కురువ బాలస్వామి (చిక్కొండు), నందికొట్కూరు నియోజకవర్గంలోని మిడ్తూరు మండల అధ్యక్షులుగా చింతలపల్లి గ్రామానికి చెందిన కురువ బాల నాగన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు ఎ. రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షులు ెజ నారాయణ, వెంకటకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కురువ శివ నారాయణ (పెద్దపాడు) పాల్గొని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులకు అభినందనలు తెలిపారు.

అలాగే గడివేముల కురువ శివశంకర్, కురువ రాముడు (పారుమంచాల), వేణుగోపాల్, శ్రీనివాసులు (మంచాలకట్ట)తో పాటు పలువురు కులస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి హాజరై సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఓర్వకల్లు మండలంలొద్ది పల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు

కోరం సహాయంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలొద్ది పల్లె: మండల విద్యాశాఖ అధికారి శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి గారు, ఎస్ఎంసీ ఎన్నికల ప్రత్యేక అధికారి శ్రీ సత్యనారాయణ గారు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లొద్ది పల్లెలో నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలకు హాజరయ్యారు. తరగతుల వారీగా తల్లిదండ్రుల కోరం ఆధారంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.



ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీకి చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియను అధికారులు పర్యవేక్షిస్తూ, నిబంధనల ప్రకారం కమిటీని ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలలో ఎస్ఎంసీ కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు.

చెరువులను పూర్తిస్థాయిలో నింపే ప్రక్రియను వేగవంతం చేయాలి

తాగునీటి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.. హెల్త్ క్లినిక్స్, అంగన్‌వాడీ భవనాలు, సీసీ రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)

జిల్లాలోని అన్ని చెరువులను నీటితో నింపే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. తాగునీటి పనులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హంద్రీ–నీవా నీటి ప్రవాహం మరో పది రోజుల పాటు, ఎల్ఎల్‌సీ నీటి ప్రవాహం నవంబర్ 10వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాలోని చెరువులను వీలైనంత త్వరగా నింపాలని సూచించారు. జిల్లాలోని 35 నీటి చెరువుల్లో ఇంకా 18 చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదని తెలిపారు. వీటిలో 75 శాతం నీటిమట్టంతో 11 చెరువులు, 50 శాతం నీటిమట్టంతో 5 చెరువులు, 25 శాతం నీటిమట్టంతో 2 చెరువులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చెరువులను కూడా పూర్తిస్థాయిలో



నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా బోర్‌వెల్‌లను లోతుగా డ్రిల్లింగ్ చేయడం, ఫిల్టర్ల మార్పు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం తదితర పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న హెల్త్ క్లినిక్స్, అంగన్‌వాడీ భవనాలు, సీసీ రోడ్లు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన అనుమతులను వెంటనే పొందడంతోపాటు, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



జిల్లాకు రావాల్సిన 15వ, 16వ ఆర్థిక సంఘం నిధులను త్వరగా రాబట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిధుల వినియోగం, పెండింగ్ అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రారెడ్డి, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివసాగర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ ఖాదర్, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ జితేంద్ర, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ మూర్తి పాల్గొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ.. యువకులకు క్రీడా పోటీలు



బండి ఆత్మకూరు, అక్టోబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):- వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు అటవీశాఖ అధికారులు యువకులకు క్రీడా పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. శనివారం బండి ఆత్మకూరు అటవీ అధికారి నాసిర్ ఝా ఆధ్వర్యంలో మండలంలోని ప్రభాత్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో అటవీ అధికారులు యువకులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఆయన ప్రభాత్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. సత్యనారాయణ, ఓంకారం దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డిలతో కలిసి పోటీలను ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పది జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. హోరా హోరీగా సాగిన వాలీబాల్ పోటీల్లో నారాయణపురం జట్టుపై ఈర్నపాడు జట్టు విజయం సాధించగా రన్నర్ ఆఫ్ గా నారాయణపురం జట్టు నిలిచింది. అలాగే ఎన్ ఆర్ కుంట చెంచు గూడెం, జాగ్వార్ బేస్ క్యాంప్, కోబ్రా బేస్ క్యాంపు, నారాయణపురం, లింగాపురం, ఈర్ణపాడు, సింగవరంల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండి ఆత్మకూరు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ పుణ్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్టు టైగర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించడం కోసమే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అయితే ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారన్నారు. అటవీ సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని తమ వంతు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మద్దూరు గ్రామ సమీపంలో ఆటో బోల్తా పడి నంద్యాల మహిళ పెద్ద నాగమ్మ మృతి

ఆరుగురికి తీవ్ర గాయాలు

పాములపాడు అక్టోబర్-3 రిపబ్లిక్ న్యూస్:-పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీ 21టి, ఐ 0948 నెంబర్ గల ఆటో బోల్తా పడి దూదేకుల పెద్ద నాగమ్మ భర్త ఉషనయ్య అనే మహిళ మృతి చెందగా, ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయనీ తెలిపారు. పాములపాడు ఎస్సై పి.తిరుపాలు తెలిపిన వివరాల మేరకు నంద్యాల పట్టణంలోని, క్రాంతి నగర్ కు చెందిన దూదేకుల



శివరామయ్య కుటుంబం, వారి బంధుమిత్రులు మొత్తం పదిమంది పాములపాడు మండలంలోని, కృష్ణానగర్ గ్రామానికి పెళ్లి సంబంధం నిశ్చితార్థం చేసుకునేందుకు రెండు ఆటోలలో కృష్ణనగర్ గ్రామానికి వస్తున్న క్రమంలో మద్దూరు సమీపంలో కే.సి.కెనాల్ కట్ట వద్ద ఆటో వేగాన్ని డ్రైవర్ వెంకటేష్ కంట్రోల్ చేసుకోలేక అదుపుతప్పి పల్టీలు కొట్టడం జరిగిందన్నారు. ఆటోలో ఉన్న పెద్ద నాగమ్మ మృతిచెందగా అలాగే మౌలాలమ్మ, గోకారమ్మ ,నాగన్న, రాజమ్మ, మరి ఇద్దరు తీవ్ర గాయాల పాయాలయ్యారని తెలిపారు. మృతురాలి బంధువులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.తిరుపాలు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఉచిత మంచినీటి ట్యాంకర్ల ప్రారంభం



గుత్తి అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)
పట్టణ ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గుత్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి ట్యాంకర్లను ప్రారంభించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తి, పామిడి ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై ట్యాంకర్లను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గుత్తి పట్టణ శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 250 కోట్లతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. అప్పటివరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, పట్టణ అధ్యక్షుడు ఏం కే చౌదరి, దిల్కా సీనా నారాయణస్వామి,చికెన్ శీన, రమేష్, పవన్, రామకృష్ణ, మారుతి ప్రసాద్,కోణానికి కృష్ణ, సునీత, సరోజమ్మ, కందుల హేమలత, కళ్యాణి,కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్లుల్ల గ్రామ ప్రయోగ్ ఇల్లును సందర్శించిన దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కమిటీ సభ్యులు



మెట్‌పల్లి అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో గల ప్రయోగిల్లు సంస్థను సందర్శించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కమిటీ సభ్యులు. వెల్లుల్ల గ్రామంలో బాల బాలికలకు మహిళలకు యువతకు ప్రయోగిల్లు సంస్థ ద్వారా చేయూతనందిస్తూ ఉపాధి మార్గాలను చూపిస్తున్న సంస్థ మహిళలకు బాలికలకు యోగ మరియు ఇండోర్ అవుట్ డోర్ స్పోర్ట్స్ కు ప్రోత్సహిస్తున్నట్టు తెలుసుకున్న దిశా కమిటీ సభ్యులు ప్రయోగిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రయోగిల్లు వాలంటరీ ప్రదీప్ దిశా కమిటీ సభ్యులను సాధారణంగా ఆహ్వానించి సంస్థ యొక్క వివిధవిధానాలను తెలియజేశారు. జగిత్యాల జిల్లా దిశ కమిటీ అధ్యక్షురాలు వడ్డాట శ్రీదేవి మాట్లాడుతూ ప్రయోగిల్ అనే సంస్థ ఒక మారుమూల గ్రామంలో ఉండి మహిళలకు బాలికలకు ప్రోత్సాహం అందిస్తున్న సంస్థ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలు తను నేర్చుకున్న స్కిల్స్ ఇతరులకు ఉపయోగపడేలా ప్రతి ఒక్కరూ సంస్థ మనుగడకు కృషి చేయాలని కోరారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ప్రయోగిల్లు నిర్వాహకులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రయోగిల్లు నిర్వాహకులతో పాటు జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షురాలు ఒడ్డాటా శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు నన్నపరాజు సుజాత, పోతు వినోద, చర్లపల్లి మంజుల, కాందేసు విజయ, చెరుకు గంగా లక్ష్మి, వడ్డాట రాధా, స్వప్న లతా, జిక్కి సుజాత, జిల్లా కమిటీ అడ్వైజర్ నన్నపు రాజు రవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చెంచు గూడెంలలో ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి
52 వేల ఎంబీయూ పెండింగ్‌లను త్వరితగతిన పరిష్కరించాలి
నకిలీ ఆధార్, తప్పుడు ధృవపత్రాలపై కఠిన చర్యలు: కలెక్టర్ రాజకుమారి



నంద్యాల బ్యూరో, అక్టోబరు 03 (రిపబ్లిక్ న్యూస్)
చెంచు గూడెంలలో పెండింగ్‌లో ఉన్న ఆధార్ నమోదులను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పూర్తి చేయాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సుమారు 52 వేల మాడిటరీ బయోమెట్రిక్ అప్డేట్స్ లను దశలవారీగా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఆధార్ నమోదు, అప్‌డేట్, ఎంబీయూ, అపార్ ఐడీలు, ఆధార్ కిట్ల పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ ఆధార్ కార్డుల తయారీ, తప్పుడు ధృవపత్రాల ఆధారంగా ఆధార్ పొందే ప్రయత్నాలను కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకే గుర్తింపు వివరాలతో వేర్వేరు పేర్లపై ఆధార్ కార్డులు జారీ అవుతున్నట్లు గుర్తించిన సందర్భాలను పరిశీలించి, అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అపార్ ఐడీ నమోదులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న ఎంబీయూ క్యాంపులను సమర్థవంతంగా వినియోగించుకుని పెండింగ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెంచు గిరిజనులకు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు లేకపోవడం, తల్లిదండ్రుల పాత మొబైల్ నంబర్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అనాథ పిల్లలకు ఆధార్ నమోదు కల్పించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో పనిచేయని ఆధార్ కిట్లు, పరికరాలను గుర్తించి మరమ్మతులు లేదా అవసరమైన చోట కొత్త పరికరాల కోసం ప్రతిపాదనలు పంపాలని, ఆధార్ కేంద్రాల్లో సేవలకు అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, విద్య, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు ఆధార్ ఆధారిత ధృవీకరణ అవసరమవుతున్నందున, ప్రజలకు ఎదురవుతున్న ఆధార్ సమస్యలను శాఖల సమన్వయంతో సత్వరమే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, యూఐడిఐ రీజినల్ మేనేజర్ జావీద్, స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ అధికారి లలితాబాయి, ఐసీడీఎస్ పీడీ లీలావతిదేవి, ఎల్‌డీఎం

కుంకనూరు ఎంపీపీ పాఠశాలలో సజావుగా ఎస్ఎంసీ ఎన్నికలు
చైర్మన్‌గా బోయగిత్త పరమేష్, వైస్ చైర్మన్‌గా మాల సురేంద్ర

దేవనకొండ, అక్టోబర్ 3 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-
కుంకనూరు ఎంపీపీ పాఠశాలలో శనివారం ఎస్ఎంసీ (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) ఎన్నికలు సజావుగా జరిగాయి.పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం లక్ష్యంగా ఎస్ఎంసీ కమిటీని ఏర్పాటు చేశారు.తల్లిదండ్రులు, పాఠశాల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలో సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎస్ఎంసీ చైర్మన్‌గా బోయగిత్త పరమేష్ ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్‌గా మాల సురేంద్ర ఎన్నికయ్యారు.కొత్తగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌కు సభ్యులు పూలమాలలతోనూ మరియుశాలువాలనుతోను సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తామని వారు తెలిపారు.విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.పాఠశాల



అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు.విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు.పాఠశాలలో పరిశుభ్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసీలు కీలకంగా పనిచేస్తాయని పలువురు పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పూర్తయింది.
పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ఎన్నికలకు సహకరించారు.కొత్త కమిటీ పాఠశాల అభివృద్ధికి సమష్టిగా పనిచేయాలని సభ్యులు ఆకాంక్షించారు.
విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.
పాఠశాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.కొత్తగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.
ఎస్ఎంసీ ఎన్నికలతో పాఠశాల అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు

ఎన్నికల బరిలో జర్నలిస్ట్ కం లెక్చరర్?
గుత్తి మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

గుత్తి అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. సీనియర్ పాత్రికేయుడు, లెక్చరర్ శ్రీకరం గోవిందరాజులు ఎన్నికల బరిలోకి దిగనున్నారనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. ఆయన వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తారా.. లేక స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారా అన్నది చర్చనీయాంశంగా మారింది.
గుత్తి పట్టణంలోని వివిధ వర్గాలతో పరిచయాలు, స్నేహ సంబంధాలతో పాటు విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉందని సన్నిహితులు చెబుతున్నారు. చిన్ననాటి నుంచే రాజకీయాలపై ఆసక్తి, అవగాహన ఉన్నట్లు పేర్కొంటున్నారు. హైస్కూల్ స్థాయిలో పీపుల్ లీడర్ ఎన్నికల్లో స్నేహితులను పోటీ చేయించి గెలిపించిన అనుభవం ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో సెక్రటరీ పదవికి జరిగిన ఎన్నికల్లో ఏడుగురు అభ్యర్థులు పోటీ చేయగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించినట్లు పేర్కొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ స్థాయిలో



విద్యార్థి సంఘంలో పనిచేసిన అనుభవం ఉన్నట్లు తెలిపారు.విద్యారంగంలోనూ ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. గుత్తిలోని పలు డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్‌గా పనిచేశారు. పెద్దవడుగూరులోని శ్రీనివాస జూనియర్ కళాశాలలోనూ సేవలందించినట్లు ఆయన వర్గాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో టీచింగ్ అసిస్టెంట్‌గా పనిచేసిన అనుభవం కూడా ఉందని పేర్కొంటున్నారు.ఎంఏ, ఎల్ఎల్‌బీ, ఎం.ఫిల్, బీఈడీ విద్యార్హతలతో పాటు మంచి వక్తగా గుర్తింపు పొందారని సన్నిహితులు చెబుతున్నారు. విద్యార్థులు, మాజీ విద్యార్థులు, మిత్రులు, సన్నిహితులతో విస్తృత పరిచయాలు ఉన్నాయని పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకరం గోవిందరాజులు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తారా? ఏ పార్టీ తరపున బరిలోకి దిగుతారు? ఏ వార్డు నుంచి పోటీ చేస్తారు? లేక స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఆయన పోటీపై గుత్తి రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

రెండు అంగన్వాడి కేంద్రాలకు జిల్లా స్థాయి అవార్డులు
మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న లింగాపురం, ఏ.కోడూరు అంగన్వాడీలు
సంతోషం వ్యక్తం చేస్తున్న బండి ఆత్మకూరు మండల ప్రజలు

బండి ఆత్మకూరు, అక్టోబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):- గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న గ్రామాలకు అధికారులు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా పరిశుభ్రత, పారిశుద్యం నిర్వహణను దృష్టిలో ఉంచుకొని అధికారులు జిల్లా స్థాయిలో ఐదు అంగన్వాడి కేంద్రాలను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందజేశారు. అయితే ఇందులో బండి ఆత్మకూరు మండలంలోని ఏ.కోడూరు, జి.లింగాపురం గ్రామాలకు చెందిన రెండు అంగన్వాడి కేంద్రాలు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కింద అవార్డులకు ఎంపికయ్యాయని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాలు నందు నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం



జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి గనియ ఐఏఎస్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఎంపికైన అంగన్వాడి కార్యకర్తలకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏ.కోడూరు అంగన్వాడీ కార్యకర్త ముత్యాలమ్మ, లింగాపురం అంగన్వాడీ కార్యకర్త రుక్సానలు రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్, జిల్లా కలెక్టర్ ల చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలతోపాటు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించేందుకు ప్రత్యేకంగా కృషి చేసిన ఐసిడిఎస్ పిడి లీలావతి శ్రీశైలం ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి బండి ఆత్మకూరు మండల సూపర్వైజర్ రమాదేవి, మండల అంగన్వాడి కార్యకర్తలను మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు చెక్ పెట్టాలి
లోడ్డిపల్లె 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ విలేజ్'గా తీర్చిదిద్దాలి
అవగాహన కార్యక్రమంలో కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి





ఓర్వకల్, అక్టోబరు 03 (రిపబ్లిక్ న్యూస్)
బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం లోడ్డిపల్లె గ్రామంలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ విలేజ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. బాలికలకు విద్యను అందిస్తూ, వారి హక్కులు మరియు భద్రతపై తల్లిదండ్రులు, యువత, గ్రామ పెద్దలు అవగాహన కలిగి



ఉండాలన్నారు. గ్రామంలో బాల్య వివాహం జరిగే అవకాశం ఉందని తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు.
బాల్య వివాహాలను అరికట్టడంలో గ్రామస్థుల భాగస్వామ్యం కీలకమని, ప్రతి కుటుంబం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలిస్తే గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా మార్చడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మద్దిలేటి, అంగన్వాడీ సూపర్‌వైజర్ జరీనా, ఐసీడీఎస్ పద్మ, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సూపర్‌వైజర్ కే. విమల, గ్రామ మహిళా పోలీస్ షేక్ షమీనా, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యూత్ లీడర్లు, సంగం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలి



కర్నూలు అక్టోబర్ 3(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-
రాబోయే డీఎస్సీ2026 నోటిఫికేషన్‌లో రాయలసీమ జిల్లాల్లోని ఉపాధ్యాయ ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని రాయలసీమ రాష్ట్ర సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రజాక్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూల్ లో మాటాడుతు... 2,500కు పైగా ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్‌కు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో రాయలసీమకు న్యాయమైన వాటా కల్పించాలని కోరారు. గత మెగా డీఎస్సీ2025లో 16,347 పోస్టుల భర్తీలో రాయలసీమకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 22,088 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 2,500కు పైగా పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులకు తీవ్ర నిరాశ కలిగిస్తోందన్నారు. ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయకపోతే రాయలసీమలో నిరుద్యోగం పెరగడంతో పాటు విద్యార్థుల చదువులు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి రాయలసీమలోని అన్ని ఖాళీలను డీఎస్సీలో చేర్చాలని కోరారు.

ట్రాస్మా రాయికల్ నూతన మండల అధ్యక్షుడిగా ఎద్దండి ముత్యంరాజు రెడ్డి గౌరవ అధ్యక్షుడుగా బాల శేఖర్

రాయికల్ మండలం అక్టోబర్,03(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఆర్ఆర్ గార్డెన్లో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల యజమాన్య సంఘ సమావేశంలో ట్రాస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గ రాయికల్ మండల అధ్యక్షుడిగా ఎద్దండి ముత్యంరాజు రెడ్డి గౌరవ అధ్యక్షుడుగా బాల శేఖర్ గౌరవ సలహాదారులుగా మచ్చ గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా జూపల్లి వేణుగోపాలరావు కోశాధికారిగా దేశవేణి జనార్ధన్ ఉపాధ్యక్షుడిగా కైరం సత్యం గౌడ్ సంయుక్త కార్యదర్శి మిట్టపల్లి మహేష్ రెడ్డి కార్యవర్గ సభ్యులు అత్తినేని శంకర్, ఇసాక్,అబ్రహం,



సత్యనారాయణ, తిరుపతి, ఆఫీస్, సాదిక్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు టస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు ప్రధాన కార్యదర్శి మహదేవ్ గౌరాధ్యక్షులుగా భోగ రవి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆకుల రాజేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కోశాధికారిగా రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా జరిగాయి
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు విద్యా ప్రమాణాలను మరింతలా పెంపొందిస్తూ విద్యార్థులు ఉజ్వల బవిషత్ కోసం యజమాన్యాలు ఉపాధ్యాయులు సమన్వయంతో సాగాలని చర్చిస్తూ మండలంలో ప్రవేట్ బడుల సమగ్ర ప్రగతికి నూతన కమిటి పనిచేయాలని ఆకాంక్షించారు

మైతపూర్ పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్

రాయికల్ మండలం అక్టోబర్,03(రిపబ్లిక్ న్యూస్)
పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో బొమ్మెన మమత టీచర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ లో ఈరోజు చిన్నారుల అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి పోషకాహారం వినియోగం పై అవగహన కల్పించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తలారి నాగమణిరాజేష్, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి,వార్డ్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నవీన్, పంచాయతీ కార్యదర్శి మహేష్, జిపిఓ శ్రీనివాస్ మరియు అంగన్వాడీ టీచర్లు పద్మలత, శాంత, ఆశ వర్కర్స్ శంకరమ్మ,గంగనర్సు,తులసి,మమత మరియు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు



రాయికల్ సరస్వతీ శిశు మందిరం నూతన భవన నిర్మాణం కొరకై రూ.1.10 లక్షల విరాళం

రాయికల్ మండలం అక్టోబర్,03(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో శ్రీ సరస్వతీ శిశు మందిరం నూతన భవన నిర్మాణానికి సిరికొండకు చెందిన కోడిపెల్లి కుటుంబ ముగ్గురు సభ్యులు రూ.1,10,000/- విరాళంగా అందజేశారు. సిరికొండ మాజీ ఉపసర్పంచ్ శ్రీమతి కోడిపెల్లి సునీత రవీందర్ రెడ్డి రూ.50,000/- (ఏభై వేల రూపాయలు), శ్రీమతి కోడిపెల్లి కవిత గోపాల్ రెడ్డి (రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి, సిరికొండ) రూ.50,000/- (యాభై వేల రూపాయలు), శ్రీమతి కోడిపెల్లి రాజమణి గోపాల్ రెడ్డి రూ.10,000/- (పది వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.





ఈ విరాళాన్ని శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బోడుగం మోహన్ రెడ్డి గకి అందజేశారు.ఈ కార్యక్రమంలో డా॥ తురగ రాజా రెడ్డి , మామిడాల లక్ష్మీనారాయణ గ, కడకుంట్ల ప్రభాకర్ , కుర్మ మల్లారెడ్డి రాయికల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు పాల్గొన్నారు.
విద్యా సంస్థ అభివృద్ధి మరియు భవన నిర్మాణానికి సహకరిస్తూ విరాళాలు అందించిన కోడిపెల్లి కుటుంబ సభ్యులకు భవన నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

స్టేషన్ ఘన్పూర్ జనసేన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమన్వయం

రాయికల్ మండలం అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)
జనసేన పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నాయకులు గాదె పృథ్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎన్నికల కోఆర్డినేటర్లు శ్రీమతి మండపాక కావ్య , బెక్కం జనార్ధన్ హాజరై పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియపై జనసైనికులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ప్రతి జనసైనికుడు ఒక బాధ్యత తీసుకోవాలిప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలిప్రతి క్లస్టర్‌లో జనసేన బలమైన సమన్వయంతో ముందుకు సాగాలి!జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల స్ఫూర్తితో, సామాజిక న్యాయం, యువత భవిష్యత్తు, పట్టభద్రుల హక్కుల కోసం క్రమశిక్షణతో పనిచేద్దాం.



మాకు ప్రాణహాని ఉంది. ఆ గ్రామంలో విధులు నిర్వహించలేం.

మల్లాపూర్ అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)
'ఆ గ్రామంలో విధులు నిర్వహించలేం.. మాకు ప్రాణహాని ఉంది' అంటూ విద్యుత్ సిబ్బంది మల్లాపూర్ మండల సహాయ ఇంజనీర్‌కు ఫిర్యాదు చేశారు. విద్యుత్ సిబ్బందిని గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు గంటన్నర పాటు నిర్బంధించిన ఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం పాత ధాంరాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.. విద్యుత్ స్తంభాలకు లొకేషన్ కోసం నంబర్లు వేయడానికి ఐదుగురు విద్యుత్ సిబ్బంది గ్రామానికి వెళ్లారు. అయితే గ్రామ సర్పంచ్ భర్త తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామంలో పనులు నిర్వహిస్తున్నారంటూ వారిని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించినట్లు విద్యుత్ సిబ్బంది తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో రెండు తులాల బంగారం చోరీకి గురైందని ఆరోపించినట్లు పేర్కొన్నారు.సుమారు గంటన్నర తర్వాత లైన్మెన్ గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి సర్పంచ్ భర్తతో మాట్లాడినట్లు సమాచారం. ఈ సందర్భంగా 'నా అనుమతి లేకుండా గ్రామంలోకి వచ్చి పనులు చేయడం ఇది రెండోసారని, మరోసారి వస్తే మీ అంతు చూస్తా' అంటూ బెదిరించినట్లు విద్యుత్ సిబ్బంది ఆరోపించారు. ఈ ఘటనతో



భయాందోళనకు గురైన విద్యుత్ సిబ్బంది మల్లాపూర్ ఎస్సై అనిల్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తమకు ప్రాణహాని ఉందని, గ్రామంలో విధులు నిర్వహించేందుకు భయంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.గతంలోనూ వివిధ శాఖల సిబ్బందిని ఇలాగే తమకు తెలియకుండా పనులు చేయొద్దని హెచ్చరించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక మహిళా సర్పంచ్ పదవిలో ఉండగా ఆమె భర్త అధికారిక వ్యవహారాల్లో పెత్తనం చేయడం ఏంటని, ప్రభుత్వ సిబ్బంది విధుల్లో జోక్యం చేసుకోవడంపై అధికారులు స్పందించి సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.
ఈ ఘటన ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

బోర్నపల్లిలో గాంధీ జయంతి రోజున గాంధీ చిత్తపటానికి పూలమాలవేసి నివాళులర్పించినా గ్రామసర్పంచ్ కోడిపెల్లి రాజవ్వ గ్రామస్తులు



రాయికల్ మండలం అక్టోబర్,03(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామం లో గాంధీ జయంతి రోజున గ్రామసర్పంచ్ కోడిపెల్లి రాజవ్వ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించరు గ్రామపంచాయతీ లో మహాత్మా గాంధీ చిత్తపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులను కోరనైనది అలాగే వ్యవసాయ భూములలో పాంపండు చిన్న నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని రైతులందరికీ సూచించనైనది మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి .వి .భి .జి రామ్ జి పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని మరియు గ్రామంలోని అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవడానికి గ్రామ సర్పంచ్ అధ్యక్షతన తీర్మానించు కోన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూమేష్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆంజనేయులు లక్ష్మణ్ రాగుల సత్యం వార్డు సభ్యులు రాజేశం రజిత శారద మిగతా సభ్యులందరూ పాల్గొన్నారు గ్రామ కార్యదర్శి రాజేష్ సీనియర్ మేట్ రాకేష్ వైద్య సిబ్బంది ఝాన్సీ లావణ్య ఆశా వర్కర్ నీలిమ అంగన్వాడి వర్కర్స్ శ్రీలత రాధ మహిళా సంఘాల సి ఏ స్వప్న ఫారెస్ట్ అధికారులు కవిత సంధ్య ఇతర శాఖల వారి అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



బాల్యవివాహ రహిత గ్రామంగా గడిపాడు

గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం.. బాల్యవివాహాలకు స్వస్తి పలకాలని ప్రతిజ్ఞ





గూడూరు, (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు జిల్లా గూడూరు మండలం గడిపాడు గ్రామాన్ని లిలి"బాల్యవివాహ రహిత గ్రామం"లిలిగా తీర్చిదిద్దేందుకు గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా DCPU సామాజిక కార్యకర్త ఎన్. నరసింహులు మాట్లాడుతూ బాల్యవివాహం ఒక సామాజిక దురాచారమని, దీనికి శాశ్వతంగా స్వస్తి పలకాల్సిన అవసరం ఉందన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే ఈ తీర్మానం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే



దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బాలికల విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాల్యవివాహ రహిత భారతదేశం, ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి బి. సలీం మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. బాలికకు 18 సంవత్సరాలు, బాలుడికి 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాతే వివాహం జరిపించాలని సూచించారు. ఇకపై గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.అనంతరం గ్రామ ప్రజలంతా గడిపాడు గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ నాగమణి, ఐజూూ కౌన్సిలర్ నాగేశ్వరరావు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సిబ్బంది మారెన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఐ.ఎమ్.ఏ మహిళా విభాగం

రొమ్ము క్యాన్సర్ అవగాహన భారీ ర్యాలీ

ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి,ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

భారీ సంఖ్యలో పాల్గొన్న వైద్యులు,ఎస్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినులులి

ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సాధ్యం: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

ఐఎంఏ మహిళా వైద్యుల ప్రజా అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయం: జిల్లా కలెక్టర్ రాజకుమారి



నంద్యాల అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్) :

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం నంద్యాలలో అక్టోబర్ నెల ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం పురస్కరించుకుని వైద్యులు,కళాశాల విద్యార్థినులతో పట్టణంలో లిపింక్ వాకథన్" పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి,కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ,గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద,నంద్యాల స్త్రీ వ్యాధులు, ప్రసూతి వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణిల నిర్వహణలో ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

టౌన్ హాల్ వద్ద జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జండా ఊపి ర్యాలీ ప్రారంభించి, ర్యాలీ చివరి వరకు వైద్యులతో,విద్యార్థినులతో కలిసి నడిచారు.

ప్రారంభంలో మహిళా వైద్యులు ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులకు లఘు నాటికల ద్వారా, ప్రసంగాల ద్వారా రొమ్ము క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాథమిక దశలో గుర్తించడానికి స్వీయ పరీక్ష విధానాలు వివరించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ర్యాలీ ప్రారంభంలో ప్రసంగిస్తూ దేశంలో ప్రతి మహిళ రొమ్ము క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించడానికి స్వీయ పరీక్షలపై అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమన్నారు. తద్వారా ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో క్యాన్సర్ నుండి విముక్తి పొందడానికి ఆస్కారం ఉంటుంది అన్నారు. ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యులు అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కలెక్టర్ రాజకుమారి ప్రసంగిస్తూ మహిళలలో వచ్చే రొమ్ము క్యాన్సర్,గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పై అవగాహన ప్రతి ఒక్కరిలో పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆ దిశలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ,ఐఎంఏ సభ్యుల తో కలిసి ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహించడానికి ప్రోత్సహిస్తామన్నారు. నంద్యాల వైద్యుల సేవా దృక్పథం అభినందనీయమన్నారు. ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం నాయకులు డాక్టర్ మాధవి, డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద, డాక్టర్ సునీత, డాక్టర్ వసుధ,డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ గతంలో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించామని,పాఠశాలలలో, కళాశాలలో బాలికలకు, యువతులకు ఆరోగ్య రక్షణ అవగాహన కల్పించడం, మంచి,చెడు స్పర్శల గురించి తెలియజేయడం, పోషకాహార విలువల గురించి తెలపడం, సోషల్ మీడియా ప్రభావం, ఆత్మహత్యల నివారణలపై తరచు అవగాహన కార్యక్రమాలు "క్లినిక్ ల వెలుపల ఆరోగ్య రక్షణ"(కేర్ బియాండ్ క్లినిక్) పేరు మీద సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

ఐఎంఏ మహిళా వైద్యులు రొమ్ము క్యాన్సర్ నివారణలో స్వీయ పరీక్ష విధానాలపై రూపొందించిన కరపత్రాలను ఎంపీ, కలెక్టర్ ఆవిష్కరించారు.

ర్యాలీలో పాల్గొన్న వారందరికీ ఐఎంఏ పింక్ క్యాప్ లు అందివ్వడంతో, ర్యాలీ పింక్ ప్రవాహం లాగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం నాయకులు డాక్టర్ మాధవి, డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, డాక్టర్ వసుధ,డాక్టర్ సౌజన్య,జిల్లా వైద్యాధికారి డాక్టర్ శారద బాయ్,జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్, డాక్టర్ భార్గవ్ రెడ్డి,డాక్టర్ రాజ్ కుమార్,మహిళా వైద్యులు డాక్టర్ కల్పన,
డాక్టర్ అరుణ కుమారి,డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ నాగ రేఖ, డాక్టర్ రాధిక,డాక్టర్ తనూజ, డాక్టర్ గీతావాణి, డాక్టర్ సుస్మిత, డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ రజని, డాక్టర్ అనిత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ అరీఫా భాను, డాక్టర్ అనిత, డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ మానస, డాక్టర్ భారతి,డాక్టర్ అనుప్రియ,డాక్టర్ సునీత,తదితరులు పాల్గొన్నారు.

న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సు 61 నుండి 62 ఏళ్లకు పెంపు

న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



అమరావతి,అక్టోబరు3(రిపబ్లిక్ న్యూస్) :

రాష్ట్రంలో పనిచేస్తున్న న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును పెంచుతూ ఈనెల 1వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేసినట్లు న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ప్రస్తుతం ఉన్న న్యాయాధికారుల పదవీ విరమణ వయసు 61 నుండి 62 సంవత్సరాలకు పెంపు చేసినట్లు శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పెంపు 31-03-2026 నుండి అమల్లోకి వచ్చినట్లుగా భావించబడుతుందని పేర్కొంటూ రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో గెజిట్ ప్రచురణ కూడా ప్రచురించబడినట్లు మంత్రి తెలిపారు. కాగా గతంలో 01-11-2024 నుంచి అమలులోకి వచ్చేలా న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకుపొడిగించబడిన విషయం తెలిసిందేనని మంత్రి ఫరూక్ తెలిపారు. ఆ పిమ్మట భారత సర్వోన్నత న్యాయస్థానశీ సుప్రీంకోర్టు 05-08-2026వ తేదీన 1989 యొక్క డబ్ల్యు.పి.(సి) నెం.1022లో జారీచేసిన మధ్యంతర ఉత్తర్వు లో సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకొని, న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచే అంశాన్ని పునఃపరిశీలించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడశీ జరిగిందన్నారు. దీనిపై 24-08-2026న జరిగిన పూర్తిస్థాయి సమావేశంలో ఏపీ హైకోర్టు ధర్మాసనం కూడా 62 ఏళ్లకు పెంచాలని తీర్మానించిందన్నారు.సుప్రీంకోర్టు, హైకోర్టు సిఫారసుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనతో గవర్నర్ ఆర్డినెన్స్ జారీ అయిందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.

శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల బ్యూరో, అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

శ్రీనివాస్ సెంటర్‌లోని సాయిబాబా గుడి సమీపంలో ఉన్న నాగుల కట్ట శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఫరూక్ , అనంతరం తన సొంత ఖర్చులతో భక్తులకు, స్థానిక ప్రజలకు స్వయంగా అన్నదాన వితరణ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదలకు, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యమని, సేవాభావంతో చేసే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు . ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో సమాజ హితం కోసం, పేదల ఆకలి తీర్చడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పబ్బతి వేణు, అనుపూర్ ఈశ్వర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






చెంచు గూడెంలలో ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

52 వేల ఎంబీయూ పెండింగ్‌లను త్వరితగతిన పరిష్కరించాలి

నకిలీ ఆధార్, తప్పుడు ధృవపత్రాలపై కఠిన చర్యలు: కలెక్టర్ రాజకుమారి



నంద్యాల బ్యూరో, అక్టోబరు 03 (రిపబ్లిక్ న్యూస్)

చెంచు గూడెంలలో పెండింగ్‌లో ఉన్న ఆధార్ నమోదులను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పూర్తి చేయాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సుమారు 52 వేల మాడిటరీ బయోమెట్రిక్ అప్డేట్స్ లను దశలవారీగా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఆధార్ నమోదు, అప్‌డేట్, ఎంబీయూ, అపార్ ఐడీలు, ఆధార్ కిట్ల పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ ఆధార్ కార్డుల తయారీ, తప్పుడు ధృవపత్రాల ఆధారంగా ఆధార్ పొందే ప్రయత్నాలను కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకే గుర్తింపు వివరాలతో వేర్వేరు పేర్లపై ఆధార్ కార్డులు జారీ అవుతున్నట్లు గుర్తించిన సందర్భాలను పరిశీలించి, అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అపార్ ఐడీ నమోదులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న ఎంబీయూ క్యాంపులను సమర్థవంతంగా వినియోగించుకుని పెండింగ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెంచు గిరిజనులకు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు లేకపోవడం, తల్లిదండ్రుల పాత మొబైల్ నంబర్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అనాథ పిల్లలకు ఆధార్ నమోదు కల్పించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో పనిచేయని ఆధార్ కిట్లు, పరికరాలను గుర్తించి మరమ్మతులు లేదా అవసరమైన చోట కొత్త పరికరాల కోసం ప్రతిపాదనలు పంపాలని, ఆధార్ కేంద్రాల్లో సేవలకు అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, విద్య, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు ఆధార్ ఆధారిత ధృవీకరణ అవసరమవుతున్నందున, ప్రజలకు ఎదురవుతున్న ఆధార్ సమస్యలను శాఖల సమన్వయంతో సత్వరమే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, యూఐడీఐ రీజినల్ మేనేజర్ జావీద్, స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ అధికారి లలితాబాయి, ఐసీడీఎస్ పీడీ లీలావతిదేవి, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, డీఎంహెచ్ఓ శారదాబాయి, డీఎల్‌డీఓ శివారెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు భాగస్వాములు కావాలి

రైతుల ఆదాయం పెంచే మౌలిక వసతులు, ఎంఎస్ఎంఈలు, పీఎంఎఫ్ఎంఈ యూనిట్లకు రుణ సహకారం అందించాలి

అగ్రి ఇన్‌ఫ్రా, సోలార్, విద్య, హౌసింగ్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి

పశుపోషకులు, చిరు వ్యాపారులకు అవసరమైన రుణ సహకారం అందించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, అక్టోబరు 03 (రిపబ్లిక్ న్యూస్)

జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)ను పెంచడంతో పాటు సమగ్ర ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు చురుకైన భాగస్వామ్యం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జూన్ త్రైమాసికం 2026-27కు సంబంధించి డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, మైనింగ్, పర్యాటకం, సేవా రంగాల అభివృద్ధికి అవసరమైన రుణాలను సకాలంలో అందించాలని కలెక్టర్ సూచించారు. పంట రుణాల మంజూరు, రెన్యూవల్‌తో బాధ్యత పూర్తయినట్లు భావించకుండా రైతుల ఆదాయం పెరిగేలా నిల్వ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ మౌలిక వసతులకు రుణాలు అందించాలని అన్నారు. ధాన్యంలో తేమ తగ్గించేందుకు డ్రైయర్లతో కూడిన రైస్ మిల్లులు, ఉల్లి తదితర పంటల నిల్వకు కోల్డ్‌స్టోరేజీలు, గోడౌన్లు ఏర్పాటు చేసేందుకు బ్యాంకులు ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ యూనిట్లను ప్రోత్సహించాలని తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద అర్హత కలిగిన యూనిట్లకు లభించే 35 శాతం వరకు సబ్సిడీని సద్వినియోగం చేసుకునేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. కొత్త ఆలోచనలతో పరిశ్రమలు, స్టార్టప్‌లు స్థాపించేందుకు ముందుకు వచ్చే ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యావంతులను ప్రోత్సహించాలని, ఆస్తుల పూచీకత్తు వంటి అంశాల కారణంగా అర్హులైన యువతకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు రుణ సహకారం అందించాలని సూచించారు. గతంలో పీఎంఈజీపీ అమలులో జిల్లా రాష్ట్రస్థాయిలో 26వ స్థానంలో ఉండగా, బ్యాంకర్ల సహకారంతో 54 యూనిట్లకు ఆర్థిక సహాయం అందించి రాష్ట్రస్థాయి కలెక్టర్ల సమావేశంలో ప్రథమ స్థానం సాధించిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న యూనిట్ల ద్వారా స్థానికంగా ఉపాధి, అదనపు ఆదాయ అవకాశాలు పెరుగుతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పశుపోషకులకు పశుదాణా కొనుగోలు, పశు పోషణకు రుణాలు అందించి పాల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఫామ్ పాండ్లలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా రూఫ్‌టాప్ సోలార్ వినియోగాన్ని విస్తృతం చేయాలని, బ్యాంకులు తమ కార్యాలయాల్లోనూ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా నుంచి 68 రకాల ఉత్పత్తులు 86 విదేశాలకు ఎగుమతి అవుతున్న నేపథ్యంలో స్థానిక పరిశ్రమలు, ఆళ్లగడ్డ రాతి శిల్పాలు, సహజ ఉత్పత్తులు, అరటి నార, వెదురు ఆధారిత ఉత్పత్తులకు ఆర్థిక, మార్కెటింగ్ సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. వ్యర్థ పదార్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చే సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. అగ్రి ఇన్‌ఫ్రా, సోలార్ ఎనర్జీ, విద్య, హౌసింగ్ అనే నాలుగు కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లు, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రుణ దరఖాస్తుల పరిష్కారంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సకాలంలో మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సైబర్ మోసాలు, ఆర్థిక అక్షరాస్యతపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించాలని, మిగిలిన ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్‌డీఓ రామకృష్ణ, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ డి. అనిల్ కుమార్, నాబార్డ్ డీడీఎం కార్తీక్, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో కలిసి వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు విజిలెన్స్ అవగాహన ప్రచారంలో భాగంగా కలెక్టర్ సమక్షంలో అధికారులు, బ్యాంకర్లు అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com